NATIONAL SERVICE SCHEME

K.B. N. COLLEGE (A): VIJAYAWADA

# "NEED TO DEVELOP DILIGENCE"

18th March, 2022

Under the able guidance of the National Service Scheme of the college, Sramadhanam was held in the campus on March 18, 2022, the college campus hosted plastic garbage disposal events.

Dr. V. Narayana Rao, who was the Chief Guest, said that every student should develop the habit of working hard all the time. He said, NSS Units should hold programmes to develop social awareness among students. The main goal was to raise awareness about the effects of pollution. The pollution is being exacerbated by a lack of public awareness and irresponsibility. Human survival would be questionable if everything even fresh water and air was polluted. NSS Program Officers V. Seshagiri Rao and Sri D. Pavan Kumar were present during the Clean & Green Programme.





# విద్యార్థులు శ్రమించేతత్వాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి - వన్‌టౌన్:** విద్యార్థులు శ్రమించేతత్వాన్ని పెంపొందించుకోవాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు అన్నారు. ఆకళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో శ్రమదానం నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు తదితర కార్యక్రమాలను ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వీ.నారాయణరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిరంతరం శ్రమించే అలవాటు కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా కాలుష్య కారకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అవగాహనా రహిత్యం, ప్రజల నిర్లక్ష్యం వెరసి కాలుష్యాన్ని పెంచుతున్నాయన్నారు. మంచినీరు, పీల్చేగాలి ఇలా ప్రతీది కాలుష్యానికి గురవుతుంటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జే పాండురంగారావు, డీ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Sat, 19 March 2022
epaper.prajasakti.com/c/6691082

జన్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి



శ్రమదానంలో పాల్గొన్న విద్యార్థులు

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** విద్యార్థులు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని కేబీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో శుక్రవారం ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిరంతరం శ్రమించే అలవాటు కలిగి ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విభాగాలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రధానంగా కాలుష్య కారకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అవగాహనా రాహిత్యం, ప్రజల నిర్లక్ష్యం వెరసి కాలుష్యాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. మంచి నీరు, పీల్చేగాలి ఇలా ప్రతీది కాలుష్యానికి గురవుతుంటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జె.పాండురంగారావు, డి.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Sat, 19 March 2022
https://epaper.sakshi.com/c